క్లుప్తంగా

సదస్సును జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

అర్వపల్లి: సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఈ నెల 26న జరిగే జైభారత్ సామాజిక విప్లవ రణభేరి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకన్న కోరారు. ఈ మేరకు సోమవారం అర్వపల్లిలో రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జైభారత్ సాహిత్య ప్రియుడు, అంబేద్కర్ వాది దడిపల్లి వెంకట్, ఈదురు వీరపాపయ్య, పంది ధనుంజయ్, పగిడిమర్రి రాజు, సోమనర్సు, మామిడి రవి, మాచర్ల రవి పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

ఆత్మకూర్(ఎస్): టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే సీఎం కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంతోష్, ఉమేష్‌బాబు, సిద్ధు, పవన్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మందుల కిట్లు పంపిణీ

అర్వపల్లి: దీర్ఘకాలిక రోగాలైన షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ప్రతినెలా అందించే కిట్‌లను వినియోగించుకోవాలని అర్వపల్లి పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఎల్. చరణ్ అన్నారు. సోమవారం మండలంలోని కాసర్లపహాడ్ పల్లె దవాఖానాలో గ్రామంలోని షుగర్, బీపీ రోగులకు కిట్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు నాగరాణి, స్వేత, ఆశ కార్యకర్తలు సుజాత, అన్నపూర్ణ పాల్గొన్నారు.

లింగ వివక్షను అరికట్టాలి

నూతనకల్: సమాజంలో లింగ వివక్ష నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి అన్నారు. సోమవారం మండలంలోని వెంకెపల్లిలో ఎంవీ ఫౌండేషన్, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో లింగ వివక్షపై నిర్వహించిన కిషోర బాలికల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వనజ, జ్యోతిలక్ష్మి, కిషోర బాలికలు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

పెన్‌పహాడ్: గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని జెడ్పీటీసీ మామిడి అనితఅజయ్య అన్నారు. సోమవారం మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో మన్నా చర్చి ఆధ్వర్యంలో రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రామినేని పుష్పావతికృష్ణయ్య, సూర్యాపేట మన్నా చర్చి ఫాస్టర్ డాక్టర్ సల్మాన్, చర్చి పాస్టర్ బొల్లెద్దు దయాకర్, రాజు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పేరాల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగమ్మ మృతి తీరనిలోటు

నూతనకల్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సమ్మెట లింగమ్మ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, యాసపుల్లారెడ్డి, బత్తిని వెంకటేష్, ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, జూలూరి కేశవాచారి, మద్దెల సురేందర్, కృష్ణ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన వట్టిఖమ్మంపహాడ్

చివ్వెంల: మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో సోమవారం శ్రీ ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా గ్రామ శివారులోని ఆలయం వద్ద ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, సంకినేని వెంకటేశ్వర్‌రావు, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్ కలకొండ కరుణ శ్యాంసన్, ఎంపీటీసీ సభ్యుడు వేములపల్లి వాసుదేవరావు, జటంగి వెంకటేశ్వర్లు యాదవ్, పబ్బు సైదులు, గౌడ్, ఎల్కపల్లి వెంకన్న, భిక్షం పాల్గొన్నారు.

ఉండ్రుగొండలో రుద్రాభిషేకం



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చివ్వెంల: మండలంలోని ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉమామహేశ్వర స్వామికి సోమవారం వైభవంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

31 స్కూళ్లకు అటెండర్లు కరువు

- జాజిరెడ్డిగూడెం మండలంలో అపరిశుభ్రంగా మారుతున్న పాఠశాలలు
- ఒక్క స్కూల్‌కే అటెండర్.. మిగతా చోట్ల పోస్టులన్నీ ఖాళీ
- నామమాత్రంగా ఊడ్చి వెళ్తున్న పంచాయతీల సిబ్బంది
- ఇబ్బందుల్లో ఉపాధ్యాయులు



అర్వపల్లి హైస్కూల్‌లో చెత్తను తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో నాలుగో తరగతి ఉద్యోగులైన అటెండర్ల (ఆఫీస్ సబార్డినేట్ల) కొరతతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే స్కావెంజర్ల వ్యవస్థను కూడా రెండేళ్ల క్రితం రద్దు చేయడంతో పాఠశాలలను శుభ్రం చేసేవారు లేక అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. పాఠశాలల పరిశుభ్రత బాధ్యతను ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అప్పగించింది. అయితే గ్రామ పంచాయతీలకు సరిపోను సిబ్బంది లేక గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు పాఠశాలలను కూడా శుభ్రత చేయడం వారికి అదనపు పనిభారంగా మారింది. దీంతో రోజూ వెళ్లి శుభ్రం చేయలేక అప్పుడప్పుడూ నామమాత్రంగా చేస్తుండడంతో పాఠశాలలు చెత్తకుప్పలుగా మారుతున్నాయి. సమస్య తీవ్రంగా ఉన్నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మండలంలో ఒక్క పాఠశాలకే అటెండర్..

మండలంలో పీఎస్‌లు 24, యూపీఎస్‌లు 2, జెడ్పీహెచ్‌ఎస్‌లు 6తో కలుపుకొని మొత్తం 32 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. కేవలం ఒక్క జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌కు మాత్రమే అటెండర్ ఉన్నారు. మిగిలిన 31పాఠశాలల్లో అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నియోజకవర్గంలోనే అత్యధికంగా అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో 500మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అయితే ఈ పాఠశాలలో అటెండర్, స్కావెంజర్ రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పాఠశాల ఆవరణ, గదులు శుభ్రం చేయడం పెద్ద సమస్యగా మారింది. పిల్లలు ప్రతిరోజూ పడేసే చిత్తుకాగితాలు, మధ్యాహ్న భోజన సమయంలో వదిలివెళ్లే వ్యర్థాలతో ఆవరణ చెత్తకుప్పలా మారుతుంది. వీటిని రోజూ శుభ్రం చేయాలంటే గ్రామపంచాయతీ సిబ్బందికి ఇబ్బందవుతోంది. దీనికి తోడు టాయిలెట్ల క్లీనింగ్ నిత్య సమస్యగా మారింది. అలాగే గంట కొట్టడం, రిజిస్టర్లు పట్టుకెళ్లే పనులను విద్యార్థులు లేదా ఉపాధ్యాయులే చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలలకు అటెండర్లు, స్కావెంజర్లను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అనేకసార్లు విన్నవించాం



పాఠశాలల పరిశుభ్రత, టాయిలెట్ల క్లీనింగ్ కోసం అటెండర్లు, స్కావెంజర్లను నియమించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే ప్రభుత్వానికి అనేకసార్లు విన్నపాలు అందజేశాం. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.

– డి.యల్లయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు

ప్రభుత్వానికి నివేదించాం



పాఠశాలల్లో అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తున్నాం. అటెండర్లు, స్కావెంజర్ల భర్తీ రాష్ట్రస్థాయిలో జరగాల్సిఉంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల సిబ్బందితోనే పాఠశాలల ఆవరణలను శుభ్రం చేయిస్తున్నాం.

– బి.బాలునాయక్, ఎంఈఓ

డ్రెయినేజీ సమస్య లేకుండా చూస్తాం



పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట: పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రెయినేజీ సమస్య లేకుండా చూస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పెద్ద మురికి కాలువలో పేరుకొన్న సిల్ట్‌ను తొలిగించుటకు గాను ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణ ప్రగతి నిధులు రూ.28లక్షలతో సోమవారం చేపట్టిన పూడిక తీత పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. వర్షాకాలంలో ఇబ్బందులు రాకుండా రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి సూచనల మేరకు పూడిక తీత పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డ్ కౌన్సిలర్ కొండపల్లి భద్రమ్మసాగర్‌రెడ్డి, మున్సిపల్ ఈఈ జీకేడీ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటే..



ఆయుష్మాన్ భారత్‌ను ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్‌రావు

దురాజ్‌పల్లి(సూర్యాపేట): బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని, ఎన్నికల ముందుకాని, ఎన్నికల తర్వాత కాని అవి పొత్తులు పెట్టుకోవడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో పట్టణ నాయకులు వట్యాల శేఖర్ , ఖమ్మంపాటి సైదులుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలంటే అది బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా నాయకులు తుక్కాని మన్మథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్యామలగౌరి, జోగం శ్రీనివాస్, కొప్పుల క్రాంతి రెడ్డి, గుండెబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14 నుంచి ఇంటింటికీ సీపీఐ



మాట్లాడుతున్న బెజవాడ వెంకటేశ్వర్లు

దురాజ్‌పల్లి(సూర్యాపేట): ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకు ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఖమ్మంపాటి రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కోసం, అలాగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ బీజేపీకో హఠావో.. దేశ్‌కో బచావో అనే నినాదంతో సీపీఐ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనంజయ నాయుడు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు చామల అశోక్, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, గీత పనివారల సంఘ జిల్లా అధ్యక్షుడు రేగటి లింగయ్య, మైనార్టీ నాయకులు ఎండీ.పాషా, గ్రామ కార్యదర్శి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

పెన్‌పహాడ్: మండల కేంద్రానికి చెందిన సూర్యాపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ తూముల ఇంద్రసేనారావుల మాతృమూర్తి పొన్నమ్మ, సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖమ్మంపాటి లింగయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో సోమవారం మృతుల కుటుంబ సభ్యులను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం తదితరులు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మహ్మదాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ కొండేటి రజిని మామ చిలకయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్, మామిడి అంజయ్య, దంతాల వెంకన్న, నాగార్జున, షరీఫుద్దీన్, పేర్ల శ్రీధర్, మురళి, వినోద్, వెంకన్న, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

23న జర్నలిస్టుల ఆందోళనలు

సూర్యాపేట: ఈ నెల 23న భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సేవ్ జర్నలిజం పేరుతో అన్ని డివిజన్ కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేయాలని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు కె.సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చలసాని శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మిక్కిలినేని శ్రీనివాస్‌రావు, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, కార్యదర్శి బంటు కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి, కార్యదర్శి రవీందర్ శర్మ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బా విజయకుమార్, మల్లేష్, కృష్ణయ్య, శ్రీనివాసరావు, జనార్ధనాచారి, నాగరాజు, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సభలను విజయవంతం చేయాలి

దురాజ్‌పల్లి(సూర్యాపేట): ఈ నెల 25 నుంచి 27 వరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర తొమ్మిదో మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో మహాసభలకు పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు, హమాలీ యూనియన్ నాయకులు లక్ష్మయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

తిరుమలగిరి(తుంగతుర్తి): మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణవేణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో స్క్వాడ్రన్ లీడర్, గిన్నిస్ బుక్ రికార్డు హోల్డర్ జయసింహ విద్యార్థులకు మెమరీపై బ్రెయిన్ ట్రెన్ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్, 21వ శతాబ్దంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై తల్లిదండ్రులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని నగేష్, ఉపాధ్యాయులు సతీష్, యాదగిరి ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే సంక్షేమ పాలన

మద్దిరాల: బీఆర్‌ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అందుతుందని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, జెడ్పీటీసీ కన్న సురాంబ వీరన్నగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్ననెమిల గ్రామంలో ఉపాధి నిధులు రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉన్నదన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ సూరారపు గౌతమిరాజు, ఎంపీటీసీ సుంచు అవిలయ్య, కోఆప్షన్ మెంబర్ సాహెబ్‌భూషన్, రావుల వెంకన్న, సూరినేని తిరుమలరావు, అనంతుల వెంకన్న, ఆలకుంట్ల ఎల్లయ్య, సుంచు వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.



చిన్ననెమిలలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎస్‌ఏ.రజాక్

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

సూర్యాపేట రూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. సోమవారం మండలంలోని సోలిపేట గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం 'మన ఊరు–మన బడి' పథకంలో భాగంగా పాఠశాలల్లో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీరవోలు శోభారాణి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, లాలునాయక్, సుగుణమ్మ, భవాని, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



తుంగతుర్తిలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

తుంగతుర్తి: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలను లీకేజీ వ్యవహారాన్ని సిట్‌తో కాకుండా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దర్‌రెడ్డితో పాటు సభ్యులను ఉద్యోగాల నుంచి తొలగించాలన్నారు. గ్రూప్ –1 రాసిన అభ్యర్థులందరికీ రూ.లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఈ ధర్నాలో కాప రవి, మాజీ జెడ్పీటీసీ పూలమ్మ, యాదగిరి, భూతం సాగర్, పైళ్ల శంకర్, రమేష్, నరేష్, సోమన్న, బంగారాజు, సందీప్, నవీన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రాచీన సంపదను కాపాడుకోవాలి



బండిని తీసుకువెళ్తున్న అంబేద్కర్

అర్వపల్లి: ప్రాచీన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని దిశ గ్రామీణాభివృద్ధి సేవాసంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్ అన్నారు. జాజిరెడ్డిగూడెంలో అనిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఎనకటి కాలంలో ఉపయోగించిన అతి పురాతనమైన కచ్చరా బండిని ఆయన మనుమడు ప్రొఫెసర్ అనిరెడ్డి మల్లారెడ్డి అనుమతితో సోమవారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండిని ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు సారథ్యంలో నాగార్జున్‌సాగర్‌లో ఏర్పాటు చేస్తున్న ఎకో మ్యూజియంలో మట్టి మనుషుల వ్యవస్థాపకుడు వేనేపల్లి పాండురంగారావు ఆధ్వర్యంలో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ అక్కులు, నర్సయ్య, పిచ్చమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

తుంగతుర్తి: తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన తనకు ఒక్కసారి అవకాశమిచ్చి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి టికెట్ కేటాయించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. సోమవారం మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ.10వేలు విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పూసపల్లి బిక్షం, కృష్ణ, రవి, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత నీరజశంకర్‌గౌడ్

పెన్‌పహాడ్: మండలంలోని తంగెళ్లగూడెంలో నూతనంగా చేపట్టిన శ్రీ కంఠమహేశ్వర దేవాలయ నిర్మాణంతోపాటు విగ్రహాల ఏర్పాటుకు సోమవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన నారగాని నీరజశంకర్‌గౌడ్ రూ.1.50లక్షల విరాళాన్ని దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశగాని శ్రీనివాస్‌గౌడ్, కానుగు వీరస్వామి, అబ్బగాని కోటయ్య, వెంకటేష్, పందుల సైదులు, గునగంటి ఎల్లయ్య, మామిడి కోటేశ్వరరావు, శ్రీనివాస్, పందుల వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



సూర్యాపేటలో మాట్లాడుతున్న కొత్తపల్లి రేణుక



తుంగతుర్తి : గొట్టిపర్తిలో రాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న గుడిపాటి నర్సయ్య

దురాజ్‌పల్లి(సూర్యాపేట): మూడు రోజులుగా ఈదురుగాలులతో కురుస్తున్న అకాల వర్షాలకు వేలాది ఎకరాలలో రైతులు వేసిన పత్తి, మిర్చి, మామిడి పంటలకు భారీ నష్టం వాటిల్లిందని, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. చాలాచోట్ల వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతినడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు మట్టిపల్లి అంజయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, భూక్యా రాంజీ, సునీల్, హుస్సేన్, లక్ష్మి పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి

తిరుమలగిరి (తుంగతుర్తి): వడగండ్ల వానకు పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. సోమవారం తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో సీపీఎం నాయకులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి పంటలు నష్ట పోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడారి లింగయ్య, యాకయ్య, రాములు, సత్తయ్య, బాలునాయక్, కిష్టునాయక్ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

తుంగతుర్తి: వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య కోరారు. సోమవారం గొట్టిపర్తి, రావులపల్లి, మానాపురం, జలాల్‌పురం గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి మాట్లాడారు. వరి రైతులకు ఎకరాకు రూ.50వేలు, మామిడికి రూ.2లక్షలు, మిర్చికి రూ.2లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, అజయ్, రామయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

తుంగతుర్తి మండలంలో వడగండ్లకు పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో వీఎన్ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట ఓరుగంటి అంతయ్య, దేవరాజ్, రమేష్, వెంకయ్య, సోమయ్య, సుశీల ఉన్నారు.

నాగారం: నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.వలీ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

అర్వపల్లి: అర్వపల్లిలో ఇటీవల జరిగిన శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా జాజిరెడ్డిగూడెం ఆలయం నుంచి తీసుకొచ్చిన ఉత్సవ విగ్రహాలను సోమవారం తిరిగి దేవరాజ వాహనం, పల్లకి సేవలో ఊరేగింపుగా అదే గ్రామానికి తరలించారు. పల్లకి సేవకు మహిళలు మంగళహారతులు పట్టి టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో దేవస్థాన డైరెక్టర్ కోటమర్తి మల్లయ్య, అర్చకుడు అర్వపల్లి యోగానంద దీక్షిత్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామాత పండుగ

అర్వపల్లి: కొమ్మాల గ్రామపంచాయతీ ఆవాసం మర్రిబావి, మేడిబావితండాలో సోమవారం దుర్గామాత ఆలయాల ఐదో వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపి గిరిజనులు పండుగ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, అర్వపల్లి దేవాలయ మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, గంగదెరి శ్రీనివాస్, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ మెండె సురేష్, వేముల గణేష్, ఉయ్యాల రాము, యాకూబ్, బాలు, ఫిరోజ్, నవీన్, సురేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనంతా స్కాంలు, లీకేజీలే..



మహ్మదాపురంలో పాదయాత్రలో పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్: కేసీఆర్ పాలనంతా స్కాంలు, లీకేజీలమయంగా మారిందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మండలంలోని దుబ్బతండా, లాల్‌సింగ్‌తండా, మహ్మదాపురం గ్రామాల్లో కొనసాగిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ మహా పాదయాత్రలో ఆయన మాట్లాడారు. పేపర్లను లీక్ చేయడంతో నిరుద్యోగులు వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొండేటి పవన్, ముదిరెడ్డి రమణారెడ్డి, ధరావత్ వెంకన్న నాయక్, కుందూరు వెంకట్‌రెడ్డి, యాట ఉపేందర్, స్వామి నాయుడు, ఫారూఖ్, భాస్కర్, సైదా, మామిడి సోమయ్య, కొండేటి లచ్చయ్య, లక్ష్మయ్య, లక్ష్మీనారాయణ, ఉప్పలయ్య, బిక్కు, లాలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి: వడగండ్ల వానకు ఇల్లు పూర్తిగా దెబ్బతిన్న మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు ఇరుగు సైదులుకు సోమవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పోతరాజు సురేష్ సభ్యులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఆత్మకూర్ (ఎస్): మండల పరిధిలోని బోర్యాతండాలో సోమవారం సర్పంచ్ లింగానాయక్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా 'మనబడి' పనులు



పూర్తికావొచ్చిన డైనింగ్ హాల్ నిర్మాణం

అర్వపల్లి: అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మన ఊరు–మనబడి కార్యక్రమంతోపాటు ఇతర నిధులు దాదాపు రూ.60లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. డైనింగ్‌హాల్, కిచెన్ షెడ్ నిర్మాణాలు పూర్తి కావొచ్చాయి.

ముగిసిన విచారణ

నూతనకల్: చిల్పకుంట్ల సంఘబంధంపై గ్రామస్తులు, మహిళా సంఘాల ఫిర్యాదు మేరకు అధికారులు చేపట్టిన విచారణ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా సెర్ప్ ఆడిటర్స్ బాలస్వామి, మల్లేష్ మాట్లాడుతూ 2020–21 మార్కెట్ నిర్వహణ, స్త్రీనిధి స్వయం సమృద్ధి రుణాల మంజూరు, సంఘబంధం లావాదేవీలపై గ్రామస్తులు, సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడు రోజులుగా విచారణ నిర్వహించామన్నారు. నివేదికను జిల్లా అధికారులకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.